నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 26-2-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 172 పేజీలు:4 వెల: రూ.1/-

తెలంగాణ విద్యార్థులను ఆదుకోండి.. ప్రయాణ ఖర్చులు భరిస్తామన్న కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 25: ఉక్రెయిన్‌లో చిక్కుకున్న తెలంగాణ విద్యార్థులను ఆదుకోవాలని కోరుతూ విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. విద్యార్థులను స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేయాలని కేంద్రానికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పూర్తి ప్రయాణ ఖర్చులను భరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఉక్రెయిన్‌లోని తెలంగాణ విద్యార్థులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్, రాష్ట్ర సచివాలయంలో హెల్ప్ లైన్ నంబర్లను ఏర్పాటు చేసింది. ఎప్పటికప్పుడు విదేశాంగ శాఖ అధికారులతో సీఎస్ సోమేశ్ కుమార్ సంప్రదింపులు జరుపుతున్నారు. హెల్ప్ లైన్ సెంటర్లకు రాత్రి నుంచి ఇప్పటి వరకు 75 ఫోన్ కాల్స్ వచ్చినట్లు సీఎస్ వెల్లడించారు. తెలంగాణ విద్యార్థులకు అవసరమైన భరోసా ఇస్తున్నామని తెలిపారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ హెల్ప్ లైన్ నంబర్ ? 70425 66955, 99493 51270, 96456 63661.

కీవ్ వైపు దూసుకెళ్తున్న రష్యా దళాలు

ఉక్రేనియన్ ఆర్మీ యూనిఫాంలో రష్యా సైనికులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: ఉక్రెయిన్‌పై దాడి చేస్తున్న రష్యా సైనిక దళాలు రాజధాని కీవ్ వైపునకు వేగంగా దూసుకెళ్తున్నాయి. కాగా, రష్యా సైనికులు ఉక్రెయిన్ ఆర్మీ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రష్యా సైనికులు ఉక్రేనియన్ ఆర్మీ యూనిఫాంలోకి మారారు. ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఈ మేరకు శుక్రవారం ఆరోపించింది. 'ఉక్రెయిన్ సాయుధ దళాలకు చెందిన రెండు వాహనాలను రష్యన్ మిలిటరీ స్వాధీనం చేసుకుంది. రష్యా సైనికులు ఉక్రేనియన్ యూనిఫాంలోకి మారి ఆ వాహనాల్లో కీవ్‌కు వెళ్తున్నారు. రష్యా ట్యాంకులు అనుసరిస్తున్నాయి' అని ఉక్రెయిన్ డిప్యూటీ డిఫెన్స్ మినిస్టర్ తెలి పారు. ఈ మేరకు కీవ్‌లోని స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

మరోవైపు ఉక్రెయిన్‌ను చుట్టుముట్టిన రష్యా దళాలు అన్నివైపుల నుంచి ఆ దేశంలోకి దూసుకొస్తున్నాయి. రష్యా దళాలు ప్రధానంగా ఈశాన్య, రాస్ట్ నుంచి రాజధాని కీవ్‌ను సమీపిస్తున్నాయని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. కాగా, కీవ్‌కు వెలుపల రష్యా దళాలతో ఉక్రెయిన్ సైనికులు పోరాడుతున్నారని అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. శత్రువు తొలి టార్గెట్ తానేనని అన్నారు. రెండో టార్గెట్ తన కుటుంబం అని చెప్పారు. రష్యా దళాలు దూసుకువస్తున్నప్పటికీ తాను కీవ్‌లోనే ఉంటానని జెలెన్‌స్కీ తెలిపారు. తన కుటుంబం కూడా కీవ్‌లోనే ఉందన్నారు. ఉక్రెయిన్ అధినేతను అంతం చేసి దేశాన్ని రాజకీయంగా నాశనం చేయాలని రష్యా కోరుకుంటున్నదని వీడియో సందేశంలో ఆయన ఆరోపించారు. రష్యాపై పోరాటంలో తాము ఒంటరైపోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఉక్రెయిన్‌లో తెలుగు విద్యార్థులు.. కేంద్ర విదేశాంగశాఖ మంత్రికి సీఎం జగన్ ఫోన్..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:రష్యా – ఉక్రెయిన్ సంక్షోభం నేపథ్యంలో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థులను, తెలుగువారిని క్షేమంగా తిరిగి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను ముమ్మరం చేసింది.

ఈమేరకు ముఖ్యమంత్రి వైయస్.జగన్, కేంద్ర విదేశాంగశాఖ మంత్రి శ్రీ జయశంకర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఉక్రెయిన్‌లో ఉంటున్న తెలుగువారిని క్షేమంగా వెనక్కి తీసుకొచ్చే విషయమై చర్చించారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలను జయశంకర్, ముఖ్యమంత్రికి వివరించారు. ఉక్రెయిన్ పక్కనున్న దేశాలకు వారిని తరలించి అక్కడ నుంచి ప్రత్యేక విమానాల ద్వారా భారత్‌కు తీసుకు వచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎలాంటి ముప్పులేకుండా వారిని భద్రంగా తీసుకురావాలని సీఎం, కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

అంతకుముందు ఇదే అంశంపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఢిల్లీలో ఏపీ భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి అంతర్జాతీయ సహకారంపై ప్రత్యేక అధికారి జితేష్ శర్మలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి చెందిన తెలుగు విద్యార్థులను ఉక్రెయిన్ నుంచి క్షేమంగా వెనక్కి తీసుకురావడంపై కేంద్ర విదేశాంగశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని సీఎంకు వివరించారు. ఏపీఎన్ఆర్‌టీఎస్ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామి అయ్యిందన్నారు. జిల్లా కలెక్టర్ల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. విద్యార్థుల వివరాల సేకరణతో పాటు, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలన్నారు. కాల్ సెంటర్లకు ఎలాంటి సమాచారం వచ్చినా వెంటనే దాన్ని విదేశాంగశాఖ అధికారులకు చేరవేసి ఫాలో అప్ చేయాలన్నారు.

రష్యా పోరాటంలో ఒంటరై పోయాం.. ఉక్రెయిన్ ప్రెసిడెంట్ ఆవేదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: రష్యాతో జరుగుతున్న పోరాటంలో తాము ఒంటరిగా మిగిలిపోయామని ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల సాయం అందుతుందని భావించామని కానీ అలాంటిదేమీ జరగలేదని వాపోయారు. స్వాతంత్ర్య పోరాటంలో తాము ఒంటరిగా మిగిలామన్నారు. ఉక్రెయిన్‌తో ఉన్నారా? లేరా? అని మిత్రపక్ష దేశాలను అడుగుతున్నానని తెలిపారు. ఒక వేళ తమకు మద్దతుగా ఉంటే నాటో కూటమిలోకి మమ్మల్ని తీసుకోవడానికి ఎందుకు సిద్ధంగా లేరు అని ప్రశ్నించారు. మా దేశ భద్రత హామీల గురించి మాట్లాడేందుకు తాము భయపడం.. కానీ తమ దేశ రక్షణ మాటేమిటి అని అడిగారు. ఆ హామీని ఏ దేశాలు తమకు అందిస్తాయి అనేదే చూస్తున్నామని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

సైనిక లక్ష్యాలపై మాత్రమే దాడులు చేస్తున్నామని రష్యా చెబుతున్న, పౌరులపై కూడా దాడులు జరుగుతున్నాయని జెలెన్‌స్కీ తెలిపారు. తాను రాజధాని విడిచి పారిపోయినట్లు వస్తున్న వార్తలను ఉక్రెయిన్ ప్రెసిడెంట్ తీవ్రంగా ఖండించారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా తాను ప్రజలతోనే ఉంటానని జెలెన్‌స్కీ తేల్చిచెప్పారు.

ఉక్రెయిన్ ఆర్మీ లొంగిపోతే చర్చలకు సిద్ధం: రష్యా విదేశాంగ మంత్రి

మాస్కో, ఫిబ్రవరి 25:: ఉక్రెయిన్‌పై దాడికి దిగిన రష్యా సైనిక దళాలు ఆ దేశ రాజధాని కీవ్‌లోకి దూసుకెళ్తున్నాయి. దీంతో కీవ్ వెలుపల ఉక్రెయిన్ ఆర్మీ తన పోరాటాన్ని తీవ్రం చేసింది. ఈ నేపథ్యంలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్ సైన్యం పోరాటాన్ని ఆపి లొంగిపోతే చర్చలకు సిద్ధమని తెలిపారు. శుక్రవారం మాస్కోలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉక్రెయిన్ ప్రజలు, ప్రజా సంస్థలపై తాము దాడులు చేయడం లేదని చెప్పారు. ఉక్రెయిన్‌ను నియో–నాజీలు పరిపాలించాలని రష్యా కోరుకోవడం లేదన్నారు. పౌరుల రక్షణ కోసమే ఉక్రెయిన్‌లో సైనిక చర్య చేపట్టినట్లు తమ అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారని గుర్తు చేశారు. అణచివేత నుంచి విముక్తి పొందితేనే ఉక్రేనియన్లు తమ భవిష్యత్తును స్వేచ్ఛగా నిర్ణయించుకుంటారని అన్నారు.

మరోవైపు ఉక్రెయిన్‌ను చుట్టుముట్టిన రష్యా దళాలు అన్నివైపుల నుంచి ఆ దేశంలోకి దూసుకొస్తున్నాయి. రష్యా దళాలు ప్రధానంగా ఈశాన్య, రాస్ట్ నుంచి రాజధాని కీవ్‌ను సమీపిస్తున్నాయని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. కాగా, కీవ్‌కు వెలుపల రష్యా దళాలతో ఉక్రెయిన్ సైనికులు పోరాడుతున్నారని అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. శత్రువు తొలి టార్గెట్ తానేనని అన్నారు. రెండో టార్గెట్ తన కుటుంబం అని చెప్పారు. రష్యా దళాలు దూసుకువస్తున్నప్పటికీ తాను కీవ్‌లోనే ఉంటానని జెలెన్‌స్కీ తెలిపారు. తన కుటుంబం కూడా కీవ్‌లోనే ఉందన్నారు.

ఉక్రెయిన్‌తో చర్చించండి.. పుతిన్‌ను కోరిన చైనా అధ్యక్షుడు

మాస్కో, ఫిబ్రవరి 25:: ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపేయాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కోరారు. ఇవాళ ఆయన పుతిన్‌తో మాట్లాడారు. ఉక్రెయిన్‌తో చర్చలు జరపాలని పుతిన్‌ను జిన్‌పింగ్ కోరినట్లు తెలుస్తోంది. మరోవైపు ఉక్రెయిన్ సైన్యం ఆయుధాలను త్యజిస్తే, అప్పుడు ఆ దేశంతో చర్చలకు సిద్ధమని రష్యా వెల్లడించింది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ మంత్రి లవ్‌రోవ్ తెలిపారు. వేర్పాటువాదం నుంచి ఉక్రెయిన్‌కు విముక్తి కల్పించాలని ఆయన అన్నారు. గురువారం రష్యా త్రివిధ దళాలు ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిన విషయం తెలిసిందే. రెండవ రోజే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను రష్యా బలగాలు చుట్టుముట్టాయి. తాజా సమాచారం ప్రకారం కీవ్‌లోని ఈశాన్య, తూర్పు ప్రాంతాలను రష్యా సైన్యం ఆధీనంలోకి తీసుకున్నది.

లొంగిపోయేది లేదన్న ఉక్రెయిన్ సైనికులు.. 13 మందిని కాల్చేసిన రష్యన్ నేవీ

హైదరాబాద్, ఫిబ్రవరి 25:ఉక్రెయిన్‌పై రెండో రోజూ రష్యా దాడి కొనసాగుతున్నది. పెద్దగా ప్రతిఘటన ఎదురుకాకపోవడంతో రష్యన్ బలగాలు ఉక్రెయిన్ రాజధాని కీవ్ వైపు దూసుకెళ్తున్నాయి. అయితే మాస్కో సైన్యంతో ఉక్రెయిన్ దళాలు శక్తిమేర పోరాడుతూ సాహసాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశాన్ని రక్షించడానికి సైనికులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో శత్రువుకు లొంగిపోకుండా తుదిశ్వాస విడుస్తున్నారు.

రష్యా సరిహద్దుల్లోని నల్ల సముద్రంలో ఉక్రెయిన్‌కు చెందిన స్నేక్ ద్వీపం ఉన్నది. అక్కడ రక్షణగా తన బలగాలను మోహరించింది. గురువారం ఉదయం ఉక్రెయిన్‌పై రష్యా మిలిటరీ ఆపరేషన్ ప్రారంభించింది. ఆ సమయంలో స్నేక్ ద్వీపంలో 13 మంది సైనికులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సముద్ర జలాల్లో గస్తీ నిర్వహిస్తున్న రష్యన్ నేవీకి చెందిన వార్‌షిప్ అక్కడికి వచ్చింది. దీంతో ఉక్రెయిన్ సైనికులను గుర్తించిన వార్ షిప్ సిబ్బంది వారిని లొంగి పోవాలని సూచించారు. లేదంటే కాల్చేస్తామని హెచ్చరించారు. దానికి ఆ సైనికులు తిరస్కరించడంతో వార్ షిప్ నుంచి గుండ్ల వర్షం కురిసింది. దీంతో 13 మంది ఉక్రెయిన్ సైనికులు మరణించారు.

కేంద్ర బడ్జెట్ పై నిర్వహించనున్న వెబినార్‌ను నేడు ప్రారంభించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:కేంద్ర బడ్జెట్ పై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నిర్వహించనున్న వెబినార్ ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రేపు ప్రారంభించనున్నారు. రేపు ఉదయం 10 గంటలకు వెబినార్ ప్రారంభమవుతుంది. ఉదయం 10.45 నుంచి మధ్యాహ్నం 1.50 గంటల వరకు మూడు సదస్సులు నిర్వహిస్తారు. ఆయుష్మాన్ భారత్, డిజిటల్ మిషన్, ఇ–సంజీవని , టెలి మెంటల్ హెల్త్ అంశాలపై సదస్సులు జరుగుతాయి.

ఆరోగ్య రంగంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం కల్పించేందుకు గల అవకాశాలను చర్చించి, సంబంధిత వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో ఈ వెబినార్ ను నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగం తరువాత బడ్జెట్ కు సంబంధించి వివిధ అంశాలపై వెబినార్లను నిర్వహించడం జరుగుతుంది/ వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహించనున్న వెబినార్ లో పలువురు ప్రముఖులు, నిపుణులు పాల్గొంటారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, పరిశ్రమలు, అంకుర సంస్థలు, విద్యా రంగానికి చెందిన ప్రతినిధులు, నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగిస్తారు. సదస్సు ముగింపు సమావేశానికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ సంయుక్తంగా అధ్యక్షత వహిస్తారు.

ఈ కింది అంశాలపై వెబినార్ లో సదస్సులను నిర్వహించడం జరుగుతుంది..ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్:

నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వి కె పాల్ సదస్సు అనుసంధానకర్తగా వ్యవహరిస్తారు. ఎన్‌హెచ్ఎ అడిషనల్ సీఈఓ డాక్టర్ ప్రవీణ్ గెడం ప్రసంగిస్తారు. యశోద హాస్పిటల్ శ్రీమతి ఉపాసన అరోరా, నారాయణ హెల్త్ చైర్మన్ డాక్టర్ దేవి శెట్టి, మెట్రోపొలిస్ ల్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ అమిరా షా, హెల్త్ కేర్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ హర్ష్ మహాజన్, సీఐఐ ప్రతినిధులు శ్రీ రాజీవ్ వాసుదేవన్, ఆయుర్వేద్ ఈ సదస్సులో ప్రసంగిస్తారు.

జాతీయ టెలీ–మెడిసిన్ కార్యక్రమాలు మరియు ఇ–సంజీవని:

పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ కె శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షతన ఈ సదస్సు జరుగుతుంది. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ లవ్ అగర్వాల్ ఈ –సంజీవని పై ప్రసంగిస్తారు. ఎన్‌హెచ్ఎం కర్ణాటక ఎండీ డాక్టర్ అరుంధతీ చందర్‌శేఖర్, అపోలో హాస్పిటల్ జాయింట్ ఎండీ శ్రీమతి సంగీతారెడ్డి, టాటా మెడికల్ అండ్ డయాగ్నోస్టిక్స్ సీఈవో శ్రీ గిరీష్ కృష్ణమూర్తి, బీఐఎస్‌లోని టెలిహెల్త్ స్టాండర్డ్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ అశ్విని గోయెల్ సదస్సులో ప్రసంగిస్తారు.

టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రాం:

నిమ్హాన్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రతిమ మూర్తి ఈ సదస్సుకు అనుసంధానకర్తగా స్వాగత ప్రసంగం చేస్తారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఎండీ శ్రీ వికాస్ షీల్ టెల్ టెలి మెంటల్ హెల్త్ ప్రోగ్రాం ప్రాధాన్యతను వివరిస్తారు. ది యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా క్లినికల్ ప్రొఫెసర్ ఆఫ్ సైకియాట్రీ డాక్టర్. మోహన్ ఐజాక్, ఆరోగ్య అంశాలపై పరిశోధనలు చేస్తూ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన (అమెరికా /గోవా) డాక్టర్ అనంత్ భాన్, , పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు డాక్టర్ ప్రీతి కుమార్, ఐఐటీ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ టీ. కే. శ్రీకాంత్, నిమ్హాన్స్ నుంచి డాక్టర్ కిషోర్ కుమార్ ఈ సదస్సులో పాల్గొంటారు.

సంబంధిత వర్గాల మధ్య విస్తృతంగా చర్చలు జరిగే విధంగా సదస్సులను నిర్వహించడం జరుగుతుంది. సదస్సులో తీసుకునే నిర్ణయాలను అమలు చేసేందుకు సమగ్ర కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుంది. వెబినార్ లో ప్రధానమంత్రి ప్రసంగాన్ని దూరదర్శన్ న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

తెలంగాణలో 31 శాతానికి పెరిగిన పచ్చదనం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 25:తెలంగాణలో పచ్చదనం పెంపు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో పచ్చదనం 24 శాతం నుంచి 31 శాతానికి పెరిగింది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గ్రాండ్ కాకతీయలో ఫారెస్ట్ నేషనల్ వర్క్ షాప్‌ను రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి కేటీఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. నగరాల్లో భవనాలు కూలగొట్టి చెట్లు నాటే పరిస్థితులు భవిష్యత్‌లో రాకుండా చూడాలని సీఎం కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన మొదట్లో తమకు చెప్పారని గుర్తు చేశారు. సరళతర వాణిజ్యవిధానం తరహాలో గ్రీన్ ర్యాంకింగ్స్ తీసుకొచ్చి రాష్ట్రాల మధ్య పోటీ పెంచాలని సూచించారు. నెట్ జీరో లక్ష్య సాధన దిశగా రాష్ట్రాలను ప్రోత్సహించేలా ర్యాంకింగ్ విధానాన్ని తీసుకురావాలన్నారు. పరిశ్రమలు, పట్టణాభివృద్ధితో పాటు పచ్చదనం అత్యంత ప్రాధాన్యమైన అంశం అని కేటీఆర్ పేర్కొన్నారు. పట్టణాల్లో వివిధ అభివృద్ధి పనులకు అనుమతుల విషయంలో ఆటవీశాఖ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని సానుకూలంగా స్పందించాలన్నారు.తెలంగాణ, హైదరాబాద్ ఈవోడీబీ ర్యాంకులతో పాటు పచ్చదనం పెంపులోనూ అగ్రగామిగా ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మౌళిక సదుపాయాలు దేశంలో ఏ ఇతర నగరంలో లేవన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను పచ్చదనం పెంపు కోసం సద్వినియోగం చేసుకుంటున్నామని తెలిపారు. బాగా పనిచేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకంగా కాంపా నిధులను అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కృషి విజ్ఞాన కేంద్రాల తరహాలో అటవీ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. సీడ్ బాల్స్ వేసేందుకు డ్రోన్లను కూడా వినియోగించాం అని కేటీఆర్ తెలిపారు.



యుద్ధాన్ని ఆపేయండి.. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని వ్యతిరేకిస్తూ ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను హిట్లర్, హంతకుడిగా అభివర్ణిస్తున్నారు. ఇకనైనా యుద్ధం ఆపాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో శాంటియాగో, చిలీ, లిథువేనియా వంటి పలు ప్రాంతాల్లో ప్రజలు ఉక్రేనియన్ జెండాతో ప్రదర్శనలు నిర్వహించారు. ఆందోళనకారులు మరికొన్ని చోట్ల ఉక్రెయిన్ జాతీయ గీతం ఆలపించారు. న్యూయార్క్‌లో నిరసనకారులు ఉక్రెయిన్‌కు బాసటగా నిలుస్తామని నినదించారు. టైమ్‌స్క్వేర్‌తో పాటు రష్యన్ ఫెడరేషన్ మిషన్ వద్ద గుమికూడిన నిరసనకారులు తక్షణం యుద్ధాన్నినిలిపివేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.

తెలంగాణలో 'అంతర్జాతీయ విత్తన పరీక్షా కేంద్రం' ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 25:రాజేంద్రనగర్‌లో అత్యాధునిక, అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 'తెలంగాణ అంతర్జాతీయ విత్తన పరీక్ష కేంద్రాన్ని' రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. రూ.7 వేల కోట్లతో 14,652 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ విత్తన ల్యాబ్‌ను నిర్మించారు. ఇటీవలే ఈ ల్యాబ్‌కు స్విట్జర్లాండ్ వేదికగా కొనసాగే అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ గుర్తింపు లభించింది. దేశంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన రెండో విత్తన పరీక్ష కేం ద్రంగా తెలంగాణ ల్యాబ్ నిలిచింది. ఈ ల్యాబ్ దేశంలోనే అతిపెద్దది.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో విత్తన పరిశోధన, పరీక్షా కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా చాటాలన్నారు. నాణ్యమైన విత్తనాలే వ్యవసాయంలో అత్యంత కీలకమని చెప్పారు. వ్యవసాయ అభివృద్ధి, అధిక దిగుబడులకు విత్తనమే ప్రామాణికమని స్పష్టం చేశారు. ప్రపంచ విత్తన భాండాగారం తెలంగాణ అని ఎఫ్ఏవో వెల్లడించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మన కీర్తి పెరగడం తెలంగాణకు గర్వకారణం. హైదరాబాద్‌ను చూసి గర్వపడే పరిస్థితి సీఎం కేసీఆర్ కల్పించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో ఐటీ రంగంలో తెలంగాణ ముందుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. వ్యవసాయ ఉత్పత్తుల్లో రెండో స్థానానికి ఎదిగామన్నారు. విత్తన బాండాగారంగా ప్రపంచస్థాయిలో కీర్తి గడిస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఒక్కొక్క రంగం అభివృద్ధి ద్వారా హైదరాబాద్ ప్రపంచదృష్టిని ఆకర్షిస్తుందన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ, సాగు అనుకూల విధానాల మూలంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో విత్తన రంగం మీద దృష్టి సాధించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రపంచంలో 70 నుంచి 80 దేశాలకు విత్తనాలు ఎగుమతి అవుతున్నాయని పేర్కొన్నారు. విత్తనరంగ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలి. విత్తన దృవీకరణ, పరీక్షల ల్యాబ్ వినియోగం మరింత పెరుగుతుందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు.

అంతర్జాతీయ విత్తన పరీక్షా కేంద్రం ప్రారంభోత్సవంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ జపించుచు – పదవులకే
ప్రాణము నర్పించు నట్టి ప్రజలమనోజ్ఞా
రూపొందిన వి జ్ఞానిని
"గోపాలస్వరూప పాఠకు"ని వేడలుదున్ !!

(ఫిబ్రవరి 25 జీ.ఎస్.పాఠక్ జయంతి..)

–రాధశ్రీ

సెల్: 9494481210

కోవిడ్-19 అనంతర అనారోగ్యాలు ప్రాణాంతకం

ఆంధ్రప్రదేశ్ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, కర్నాటక నటుడు పునీత్, డిజె రచన లాంటి నడి వయస్కులు లేదా యువతరం కోవిడ్-29 బారినపడి కోలుకొన్న వేళ గుండె జబ్బులతో అకాల మరణం చెందడంతో మరో సారి కోవిడ్ అనంతర జబ్బుల పట్ల చర్చకు తెర లేవడం అనివార్యమైంది. ఇలా కోవిడ్-19 అలల దెబ్బకు ఆసుపత్రిపాలై చికిత్స తీసుకొని బయట పడిన వ్యక్తులు పలు అనారోగ్య సమస్యలకు గురికావడంతో కరోనా బాధితులు ఏం జరుగునో తెలియక తీవ్ర ఆవేదనలకు లోనవుతున్నారు. కరోనాకు పూర్వం ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని వారిలో కూడా నేడు హృద్రోగ, మానసిక, మస్కులోస్కెలిటల్, ఆటోఇమ్యూన్, చర్మ, నిద్రలేమి రుగ్మతల లక్షణాలు కనిపించడం భయాందోళనలకు కారణం అవుతున్నది. ఇటీవల 'నేచర్ మెడిసిన్' పత్రిక ప్రచురించిన పరిశోధన వ్యాసంలో కరోనా అనంతర ఆరోగ్య సమస్యల గూర్చి పలు వాస్తవ విషయాలను బహిర్గతం చేసింది. కోవిడ్-19 వ్యాధి బాధితులలో అసాధారణంగా గుండె కొట్టుకోవడం, ఊపిరితిత్తులు/కాళ్ళలో రక్తనాళాలు గడ్డకట్టుకుపోవడం నిర్ధారణ కావడం విచారాన్ని కలిగిస్తున్నది.

కోవిడ్ ప్రళయంతో 72 శాతం రోగుల్లో హార్ట్ ఫెయుల్యర్స్ (హృదయ వైఫల్యం), 63 శాతం హార్ట్ అటాక్స్, 52 శాతం స్ట్రోక్స్ పెరిగాయని తేలినట్లు పరిశోధన ఫలితాలు వెల్లడిస్తున్నాయి. అన్ని వయసులు, వర్గాలు, జాతులు, దేశాలు, ప్రాంతాల ప్రజలలో ఇలాంటి కోవిడ్-19 అనంతర అనారోగ్య సమస్యలు బయట పడినట్లు వివరించారు. పరిశోధనలో భాగంగా 1,53,760 మంది కోవిడ్ రోగులను ఒక ఏడాది పాటు పరిశీలించిన పిదప ఫలితాలను విశ్లేషించారు. వ్యాక్సినేషన్ ద్వారా కరోనా సంక్రమణంతో పాటు గుండె జబ్బులు తగ్గినట్లు వివరించారు. కరోనా టీకాలు తీసుకోని కోవిడ్ రోగులలో తీవ్ర గుండె జబ్బులు పరిశీలించబడినట్లు తేలింది. కోవిడ్ బాధితుల్లో హృదయనాళ (కార్డియోవాస్క్యులార్) సమస్యలు దీర్ఘకాలం పాటు ఉండవచ్చని గమనించారు. న్యుమోనియా, ఇన్ఫ్లుయెంజా, ఎంటిరోవైరస్‌ల వలె కరోనా వైరస్ కూడా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను మిగిల్చుతున్నదని వెల్లడైంది.

ప్రపంచవ్యాప్తంగా కరోనా బాధితుల్లో కార్డియోవాస్క్యులార్ వ్యాధుల సంక్షోభం పెరగవచ్చని హెచ్చరికలు చేశారు. జర్మనీలో చేసిన అధ్యయనం ద్వారా కోవిడ్ బాధితులలో 78 శాతం మందిలో గుండె సంబంధ సమస్యలు పెరిగినట్లు, స్వీడెన్‌లో హార్ట్ అటాక్, స్ట్రోక్‌లు అధికం అయినట్లు తేలింది. కోవిడ్ బాధితుల్లో రక్తనాళాలు, బహుఅవయవ వైఫల్యాలు, గుండె, ఊపిరితిత్తులు ప్రభావితం అయినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. బ్లడ్ ప్రెషర్, బరువు పెరగడం, మధుమేహ నియంత్రణ లోపించడం, బ్రెయిన్ ఫాటిగ్యు, ఛాతీ నొప్పి, జ్ఞాపకశక్తిలో మార్పు, వాసన లేకపోవడం, ఒత్తిడి, ఉద్రేకం, జ్వరం, కండరాల బలహీనత, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది లాంటి అనారోగ్యాల తీవ్రత పెరగడం గమనించారు. కోవిడ్-19 సోకడంతో హృదయ కండరాలు దెబ్బతినడం, హృదయ క్రియాశీలత తగ్గడం గమనించారు. కోవిడ్-19ను తట్టుకొని చికిత్సతో నయం అయిన వారిలో దీర్ఘకాలిక అనారోగ్య లక్షణాలు కనిపించుటతో "పోస్ట్ కోవిడ్-19 సిండ్రోమ్" స్థితి వస్తున్నదని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. కోవిడ్ అనంతర అనారోగ్యాల్లో ముఖ్యంగా హృదయం, ఊపిరితిత్తులు, మెదడు లాంటి అవయవాలు తీవ్రంగా ప్రభావితం కావడం గమనించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా నియమనిబంధనలను తూచాతప్పక పాటిస్తూ, కోవిడ్-19 లక్షణాలు కనబడగానే పరీక్షలు చేయించుకొని, క్వారంటైన్‌లో చికిత్స పొంది, పోషకాహారం తీసుకుంటూ, కోవిడ్-19 నుంచి బయటపడాలని, కోవిడ్ అనంతర రుగ్మతల పట్ల తగు అలక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం కొనసాగించాలని శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నవమి నాటికి రాములోరి ఆలయం సిద్ధం-మంత్రి వెలంపల్లి ప్రకటన

విజయనగరం, ఫిబ్రవరి 25: రామతీర్థం బోడికొండపై తలపెట్టిన పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేసి రాముల వారి ఆలయాన్ని శ్రీరామనవమి నాటికి అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస పేర్కొన్నారు. శుక్రవారం విజయనగరం జిల్లాకు వచ్చిన ఆయన స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో ఆలయ అధికారులతో సమావేశమయ్యారు. బొడికొండపై జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఈ క్రమంలో ఆలయ ఈవో ప్రసాద్ సంబంధిత పనుల వివరాలను వెల్లడించారు. అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తి చేసి ఆలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అన్ని అర్హతలూ ఉన్నట్లయితే ప్రసాదం పథకంలో పెట్టి ఆలయాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. వచ్చే శ్రీరామనవమి నాటికి ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, పనుల్లో వేగం పెంచాలని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి, ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనంలో సామాన్యులకు ప్రాధాన్యత- వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దు

తిరుమల, ఫిబ్రవరి 25:సామాన్య భక్తులకు ఊరటనిచ్చేలా ప్రకటన చేసింది టీటీడీ. శ్రీవారి దర్శనంలో సామాన్యులకు ప్రాధాన్యత లభించేలా శని, ఆది వారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఈ రోజు టీటీడీ ప్రకటన విడుదల చేసింది. ఈ రెండు రోజుల్లో వీఐపీలకు కేటాయించిన సమయాన్ని కూడా సామాన్యులకు కేటాయించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. టీటీడీ నిర్ణయంతో సర్వదర్శనం భక్తులకు అదనంగా మరో రెండు గంటల దర్శన సమయం పెరుగుతుంది. అంతకాదు శుక్ర, శని, ఆదివారాల్లో సర్వదర్శనం టోకెన్ల సంఖ్యను పెంచుతున్నట్టు టీటీడీ ప్రకటించింది. ప్రస్తుతం రోజుకు 30 వేల టోకెన్లను టీటీడీ జారీ చేస్తోంది.

తాండూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

రంగారెడ్డి, ఫిబ్రవరి 25: తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా బరిలో ఉంటానని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ఢంకా బజాయించారు. అధిష్టానం తనకే టిక్కెట్టు ఇస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని తన నివాసంలో మీడియాతో సమావేశమైన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి సంచలన వాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీచేయడం ఖాయమన్నారు. సిట్టింగులకు టిక్కెట్టు ఇచ్చే విషయంలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, గతంలో వికారాబాద్, మేడ్చల్ నియోజకవర్గాల్లో సిట్టింగులకు టిక్కెట్టు ఇవ్వలేదని ఉదహరించారు. కొందరు స్వార్థపరులే ఎమ్మెల్యే వెంట వెళ్లారని, అయినా వాళ్లందరూ టచ్ లో ఉన్నారని తెలిపారు. వాళ్లను ఎప్పుడు పిలిచినా వస్తారన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నేతలే ఉన్నారని విమర్శించారు. మంత్రి పదవిపై అధిష్టానం చేతుల్లో ఉందని, సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు నడుచుకుంటామన్నారు. మరోవైపు మున్సిపల్ చైర్ పర్సన్ పదవిపై ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి స్పందించారు. వచ్చే ఐదేళ్ల వరకు ఆమె పదవికి ఢోకా ఉండదన్నారు. మెజార్టీ కౌన్సిలర్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఒకవేళ అవిశ్వాసం పెట్టాలనుకున్నా.. నాలుగేళ్ల వరకు వీల్లేదని అన్నారు. అప్పుడు పెట్టినా కూడా గెలుస్తామన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, ఫ్లోర్ లీడర్ శోభారాణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్ పాల్గొన్నారు.

నైట్ కర్ఫ్యూ ఎత్తివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:దేశవ్యాప్తంగా కరోనా కేసులు భారీగా తగ్గాయి? గత నెల రోజుల క్రితం వరకూ రోజుకు దేశ వ్యాప్తంగా లక్షల్లో నమోదైన కేసులు? ప్రస్తుతం వేల సంఖ్యలో మాత్రమే నమోదవుతున్నాయి. అలాగే దేశ రాజధాని అయిన ఢిల్లీలో కూడా కరోనా కేసులు భారీగా తగ్గాయి. దీంతో కోవిడ్ ఆంక్షలను సడలించింది కేజ్రీవాల్ సర్కార్. కరోనా కట్టడికి విధించిన నైట్ కర్ఫ్యూను ఎత్తివేసింది ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ. గతంలో మాస్క్ ధరించకుంటే వెయ్యి రూపాయల జరిమానా విధించేవారు. ఇప్పుడు దాన్ని 500 వరకు తగ్గించింది. నైట్ కర్ఫ్యూ ఎత్తివేయడంతో దుకాణాలు, రెస్టారెంట్లు, అర్ధరాత్రి వరకు తెరిచి ఉంటాయి. అలాగే ఏప్రిల్ 1 నుంచి పాఠశాలలు పూర్తిగా తెరవాలని నిర్ణయం తీసుకున్నారు. స్కూల్స్ లో ప్రత్యక్ష తరగతులు ప్రారంభించుకోవచ్చని చెప్పారు. అంతేకాదు బస్సులు, మెట్రో రైళ్లలో విధించిన నిబంధనలను సడలించిందని అధికారులు వెల్లడించారు.

గిరిజన మ్యూజియం, అరుదైన పుస్తకాల పరిరక్షణకు అవగాహనా ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:జాతీయ గిరిజన పరిశోధనా సంస్థ (ఎన్.టి.ఆర్.ఐ.) వనరుల (మూల) కేంద్రంగా భారతీయ ఆదిమ జనజాతి సేవా సంఘటన్ (బి.ఎ.జె.ఎస్.ఎస్.)ను రూపొందించే లక్ష్యంతో ఉభయ సంస్థల మధ్య ఒక అవగాహనా ఒప్పందం (ఎం.ఒ.యు.) కుదిరింది. న్యూఢిల్లీకి చెందిన ఎన్.టి.ఆర్.ఐ.కి, బి.ఎ.జె.ఎస్.ఎస్.కు మధ్య 2022 ఫిబ్రవరి 21వ తేదీన ఈ ఒప్పందంపై ఇరు పక్షాల తరఫున సంతకాలు జరిగాయి. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా సమక్షంలో కుదిరిన ఈ అవగాహనా ఒప్పందంపై ఎన్.టి.ఆర్.ఐ. తరఫున ఉత్తరాఖండ్ గిరిజన పరిశోధనా సంస్థ డైరెక్టర్ ఎన్.ఎస్. తోలియా, బి.ఎ.జె.ఎస్.ఎస్. అధ్యక్షుడు నయన్ చంద్ర హెంబ్రమ్ సంతకాలుచేశారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి అర్జున్ ముండా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి, భారతీయ ఆదిమ జనజాతి సేవా సంఘటన్ (బి.ఎ.జె.ఎస్.ఎస్.) సంస్థకోసం పలువురు ప్రముఖులు పనిచేశారని, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తొలి అధ్యక్షుడుగా వ్యవహరించారని చెప్పారు. భారతదేశంలోని గిరిజన తెగల బహుముఖ, సమ్మిళిత అభ్యున్నతి లక్ష్యంగా బి.ఎ.జె.ఎస్.ఎస్. ఏర్పాటైందని, 1948లో ప్రముఖ సంఘ సంస్కర్త టక్కర్ బాపా ఈ సంస్థను స్థాపించారని చెప్పారు. యు.ఎన్. దేబర్, మొరార్జీ దేశాయ్ వంటి ప్రముఖ నేతలు, సామాజిక సంస్కర్తలు ఈ సంస్థకోసం ఎంతో కృషి చేశారని, గిరిజనుల అభ్యున్నతికోసం ఎన్నో సేవలందించారని కేంద్రమంత్రి చెప్పారు. ఝుండేవాలా ప్రాంతంలో నిర్మించిన బి.ఎ.జె.ఎస్.ఎస్. భవనంలో అరుదైన పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, గిరిజన కళాఖండాలతో కూడిన మ్యూజియం ఉందని చెప్పారు. ఈ పుస్తకాలను, కళాఖండాలను పరిరక్షించని పక్షంలో సుసంపన్నమైన ఈ వారసత్వ సంపద కనుమరుగయ్యేదని అన్నారు. దేశం 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాలు జరుపుకుంటున్న ప్రస్తుత తరుణంలో ఎన్.టి.ఆర్.ఐ.కి వనరుల కేంద్రంగా బి.ఎ.జె.ఎస్.ఎస్. సంస్థను రూపొందించడం ఎంతో శుభపరిణామని అన్నారు. దీనివల్ల, న్యూఢిల్లీలోని గ్రంథాలయ సదుపాయాలను,.. గిరిజన సంస్కృతి, చరిత్రపై ఆసక్తి చూపే వారు వినియోగించుకోవచ్చని, విద్యార్థులు, పరిశోధకులు, సందర్శకులు దీన్ని గరిష్ఠస్థాయిలో వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజనుల సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం గురించి రాబోయే తరాలు కూడా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిల్ కుమార్ ఝా మాట్లాడుతూ, గిరిజన వ్యవహారాల కేంద్రమంత్రి మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు చెప్పారు. విభిన్నమైన, విశిష్టమైన ఈ వారతసత్వ కేంద్రాన్ని కేంద్రమంత్రి తన అధికారులతో కలసి స్వయంగా సందర్శించారని, ఎన్.టి.ఆంర్.ఐ. వనరుల కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారని చెప్పారు. ఈ వారతసత్వ కేంద్రాన్ని అభివృద్ధికోసం ఉత్తరాఖండ్ గిరిజన పరిశోధనా కేంద్రం, ఒడిశా గిరిజన పరిశోధనా కేంద్రం తగిన ప్రణాళికను రూపొందించడం అభినందనీయమని అనిల్ కుమార్ ఝా అన్నారు.

బి.ఎ.జె.ఎస్.ఎస్. అధ్యక్షుడు నయన్ చంద్ర హెంబ్రమ్ మాట్లాడుతూ, కేంద్రమంత్రి అర్జున్ ముండాకు ధన్యవాదాలు తెలిపారు. అధికారులతో కలసి మంత్రి సంఘటన్ కేంద్రాన్ని సందర్శించి, పుస్తకాల పరిరక్షణకు, మ్యూజియం పునరుద్ధరణకు చర్యలు చేపట్టడం సంతోషదాయకమని, అందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. లేని పక్షంలో అరుదైన పుస్తకాలు, కళాఖండాలు నిరాదరణకు గురయ్యేవన్నారు. దేశవ్యాప్తంగా బి.ఎ.జె.ఎస్.ఎస్. చేపడుతున్న వివిధ కార్యకలాపాలను, స్వాతంత్ర్య అనంతర కాలంలో గిరిజన విధానాలు, సమస్యల పరిష్కారంకోసం తమ సంస్థ చేస్తున్న కృషిని ఆయన,.. కేంద్రమంత్రికి క్లుప్తంగా వివరించారు.

ఇండియన్ ఇన్.స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐ.ఐ.పి.ఎ.) డైరెక్టర్ జనరల్ ఎస్.ఎన్. త్రిపాఠీ మాట్లాడుతూ, నేషనల్ డిజిటల్ లైబ్రరీని కాన్పూర్ ఐ.ఐ.టి. రూపొందిస్తోందని, పుస్తకాలన్నింటికీ డిజిటల్ రూపం తీసుకు వచ్చిన తర్వాత వాటిని, నేషనల్ డిజిటల్ లైబ్రరీలో పొందుపరచవచ్చని చెప్పారు.

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ నవాల్జిత్ కపూర్ మాట్లాడుతూ, పుస్తకాలు, గిరిజన కళాఖండాల పునరుద్ధరణ లక్ష్యంగా ప్రాజెక్టు చేపట్టిన కార్యకలాపాలను, పనులు పూర్తయ్యేందుకు నిర్దేశించిన కాలవ్యవధిని గురించి క్లుప్తంగా వివరించారు.

బి.ఎ.జె.ఎస్.ఎస్. గ్రంథాలయంలోని అరుదైన పుస్తకాలను, కళాఖండాలను పరిరక్షించి, వాటిని డిజిటలీకరించేందుకు, గ్రంథాలయాన్ని ఇ-లైబ్రరీగా తీర్చిదిద్దేందుకు, గిరిజన మ్యూజియంను పునరుద్ధరించేందుకు, విభిన్నమైన గిరిజన సాంస్కృతి వారసత్వ పరిరక్షణకోసం కియోస్కులు తయారు చేసేందుకు మొత్తం కోటీ 50లక్షల రూపాయలను కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ మంజూరు చేసింది. అవగాహనా ఒప్పందం కుదుర్చుకునేందుకు నిర్వహించిన సంతకాల కార్యక్రమంలో గిరిజన పరిశోధనా కేంద్రం డైరెక్టర్ రాజేంద్ర కుమార్, ఉత్తరాఖండ్ గిరిజన పరిశోధనా కేంద్రం డైరెక్టర్ ఎస్.ఎస్. తోలియా, ఒడిశాకు చెందిన షెడ్యూల్డ్ కులాలు, తెగల పరిశోధనా, శిక్షణాసంస్థ (ఎస్.సి.ఎస్.టి.ఆర్.టి.ఐ.) డైరెక్టర్ డాక్టర్ ఎ.బి. ఓటా, ఎన్.టి.ఆర్.ఐ.కి చెందిన నూపూర్ తివారీ, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పథకం (యు.ఎన్.డి.పి.) ప్రతినిధి మీనాక్షి. బి.ఎ.జె.ఎస్.ఎస్. సంస్థకు చెందిన ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

నెహ్రూ జులాజికల్ పార్క్‌లో ఆన్ లైన్ సేవలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24:జీవవైవిధ్యానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న 'నెహ్రూ జులాజికల్ పార్కును దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. జూ అభివృద్ధికి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. జూపార్కులో లేని చాలా జంతువులను తీసుకొచ్చామన్నారు. మరికొన్నింటిని తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అధ్యక్షతన జాపాట్ (జ్యూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ) కార్యవర్గ సమావేశం జరిగింది. నిర్మల్ నుంచి వర్చువల్ సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్కుతో పాటు రాష్ట్రంలోని 8 పార్కుల్లో వన్యప్రాణుల సంరక్షణ, పార్కుల అభివృద్ధి, సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేందుకు ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలపై సమావేశంలో చర్చించారు.

హైదారాబాద్ కు తలమానికంగా ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కు కోసం ప్రత్యేకంగా ఓ వెబ్ సైట్ ను రూపొందిస్తున్నట్లు పీసీసీఎఫ్ ఆర్ శోభ తెలిపారు. వెబ్ సైట్ లో సమస్త సమాచారాన్ని నిక్షిప్తం చేయడంతో పాటు టికెట్ బుకింగ్, విరాళాలు, వన్యప్రాణుల దత్తత వంటి ఇతర ఆన్ లైన్ సేవలను అందుబాటులోని తీసుకురానున్నట్లు వెల్లడించారు.

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఫారెస్ట్ బ్లాక్ లను అర్బన్ ఫారెస్ట్ పార్కుల పనుల పురోగతి, నిర్వహణపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 109 అర్బన్ ఫారెస్ట్ ఏర్పాటుకు గానూ 37 పార్కులు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. అయితే మరో 16 పార్కుల పనులు పూర్తైన ఇంకా ప్రారంభిచుకోలేదని, సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ దశల్లో ఉన్న మరో 56 పార్కుల అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు.

మహాశివరాత్రి ఆఫర్: అద్దెకు ఆర్టీసీ బస్సులు..

హైదరాబాద్, ఫిబ్రవరి 25:తెలంగాణ ఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ ఆఫీసర్ వీసీ సజ్జనార్ ఆర్టీసీ పరిరక్షణ, సంస్థ డెవలప్‌మెంట్ కోసం కొత్త కొత్త స్కీములను తీసుకొస్తున్నారు. ఆయన బాధ్యతలు తీసుకునే వరకు ఆర్టీసీ అంటే అందరికీ చులకన భావం ఉండేది. ఎండీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీఎస్ఆర్టీసీ రేంజ్‌ను ఒక లెవల్లో పెంచేశారు సజ్జనార్. మొన్నటి వరకు మేడారం జాతరకు మునుపెన్నడూ లేని రీతిలో పెద్ద ఎత్తున బస్సులను నడిపారు. పండుగల టైమ్‌లో కూడా ప్రత్యేకంగా చార్జీలు విధించకుండా రెగ్యులర్ చార్జీలతోనే వెళ్లేలా వెసులుబాటు కల్పించారు.. కాగా ఇప్పుడు మహాశివరాత్రి సందర్భంగా స్పెషల్ ఆఫర్ ఇస్తున్నారు సజ్జనార్.

మహాశివరాత్రి రోజు (మార్చి1న) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శివాలయాలకు వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC) జారీ చేసిన ఆఫర్‌లో ప్రజలు RTC) బస్సులను అద్దెకు తీసుకోవచ్చు. బస్సు సర్వీసులను అద్దెకు తీసుకోవాలనుకునే వారు 040-3010 2829కి కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. /040- 6815 3333 అని TSRTC వైస్-ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎఅ సజ్జనార్ తెలిపారు. అయితే, ఒక ప్రయాణానికి కనీసం 30 మంది ప్రయాణికులు ఉంటే మాత్రమే ఈ సేవ అందుబాటులో ఉంటుంది.

మహా శివరాత్రి రోజున కీసర గుట్టతో పాటు నగరంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తుతారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు నిర్వహించనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కొవిడ్-మహమ్మారి నేపథ్యంలో వేములవాడ జిల్లా యంత్రాంగం, ఆలయ అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించి వైరస్ వ్యాప్తి చెందకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టారు.

ఉక్రెయిన్ నుండి విద్యార్థులను తీసుకువచ్చే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది- సీఎం స్టాలిన్

చెన్నై, ఫిబ్రవరి 25:ఉక్రెయిన్ నుండి తమ విద్యార్థులను తిరిగి తీసుకురావడానికి అయ్యే ఖర్చులను తమిళనాడు ప్రభుత్వం భరిస్తుందని సీఎం స్టాలిన్ తెలిపారు. ఫిబ్రవరి 24 నుండి రష్యా దాడిలో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన రాష్ట్రానికి చెందిన విద్యార్థులను తిరిగి తీసుకురావడానికి సంబంధించిన అన్ని ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఎంకె స్టాలిన్ చెప్పారు. శుక్రవారం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, ప్రస్తుతం తూర్పు ఐరోపా దేశంలో చిక్కుకుపోయిన 916 మంది విద్యార్థులు, వలసదారులు తరలింపు కోసం అభ్యర్థించడానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలతో పాటు న్యూఢిల్లీలోని ప్రభుత్వ అధికారులను సంప్రదించారు. రష్యా సైనిక దాడిని ఎదుర్కొంటున్న ఉక్రెయిన్ నుండి 5,000 మంది తమిళనాడు విద్యార్థులు , వలసదారులను తరలించేందుకు ప్రత్యేక వందే భారత్ మిషన్ విమానాలను ప్రారంభించాలని స్టాలిన్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కోరిన ఒక రోజు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఆ దేశంలో మెజారిటీ విద్యార్థులు ..ప్రొఫెషనల్ డిగ్రీలు చదువుతున్నారు.

ఏపీ గవర్నర్‌ను కలిసిన గౌతమ్ సవాంగ్, రాజేంద్రనాథ్ రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 25:ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్ ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్(బంఖఖూఅ) ఛైర్మన్ గౌతమ్ సవాంగ్, నూతన డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం రాజ్ భవన్ దర్బార్ హాలులో గవర్నర్ తో విడివిడిగా వీరు సమావేశం అయ్యారు. వీరిని గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్సి సిసోడియా స్వాగతించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు గౌతమ్ సవాంగ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చేపడుతున్న వివిధ ఉద్యోగ నియామక ప్రక్రియలను గురించి వివరించారు. నిరుద్యోగులకు అవకాశాలు దక్కాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను రూపొందించి అమలు చేస్తుందని, తదనుగుణంగా వారు నష్టపోని విధంగా కార్యాచరణ అమలు చేస్తామని పేర్కొన్నారు. గవర్నర్ మాట్లాడుతూ ఎక్కువ మందికి ఉపాధి చూపే లక్ష్యంతో ప్రభుత్వం నిర్దేశిత ఉద్యోగ కాలమానిని రూపొందించటం శుభపరిణామమన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. న్యాయపరమైన వివాదాలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకుని నియామక ప్రకటనలు జారీ చేయాలన్నారు.

అనంతరం కలిసిన నూతన డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని గురించి గవర్నర్ కు వివరించారు. పోలీసు శాఖలో నూతనంగా చేపడుతున్న విధానాలను గురించి విపులీకరించారు. డిజిపితో గవర్నర్ మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమేనని, అవగాహనా లేమి, నిరక్షరాస్యత ఫలితంగా ఏ ఒక్కరూ అన్యాయం కాకూడదని సూచించారు. కార్యక్రమంలో రాజ్ భవన్ సంయుక్త కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ , నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, రాజ్ భవన్ ఉప కార్యదర్శి సన్యాసి రావు తదితరుల పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అజారుద్దీన్

ఫిబ్రవరి 25:కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సహకారంతో జీడిమెట్లలో నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా హాజరైన భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ఖఅఅ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజారుద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఖఅఅ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డా.మల్లు రవి, మ

దళితబంధు లబ్ధిదారుల సదస్సులో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

రంగారెడ్డి, ఫిబ్రవరి 25:దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం పైలెట్ ప్రాజెక్టు కింద నియోజకవర్గానికి 100మందిని ఎంపిక చేయడం జరిగింది. మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల్లో ఎంపికైన వారికి జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో దళిత బంధు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి మల్లారెడ్డితో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ జాన్ శాంసన్, మున్సిపల్ చైర్మన్లు చంద్రారెడ్డి, ప్రణిత గౌడ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 25:పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు అన్నారు. అందులో భాగమే జగనన్న కాలనీలని, భవిష్యత్తులో అవి ఆదర్శ నగరాలుగా మారనున్నాయని వెల్లడించారు. ప్రతి పేదవాడికీ స్థిరాస్తిగా సొంతింటిని అందజేయడమే ప్రభుత్వం సంకల్పమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు పేదలందరికీ ఇళ్లు అందించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములు కావాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పైడిభీమవరంతోపాటు పలు చోట్లు నిర్మిస్తున్న జగనన్న సంపూర్ణ గృహ లే అవుట్లలో చేపట్టిన జగనన్న కాలనీల లేఅవుట్లను మంత్రి శుక్రవారం సందర్శించారు. పైడిభీమవరంలో జగనన్న కాలనీని పర్యటించిన ఆయన నూతన గృహాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జగనన్న కాలనీలో చేపడుతున్న నిర్మాణాలపై ఆరా తీసిన మంత్రి ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పైడిభీమవరంలో 2.31 ఎకరాల్లో నిర్మిస్తున్న 84 ప్లాట్లు గల జగన్న కాలనీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇప్పటికే 59 ప్లాట్లు గ్రౌండింగ్ కాగా మిగిలినవి భూమిపూజ పనులు పూర్తి అయి వివిధ స్థాయిలలో నిర్మాణాలు జరుగుతున్నాయని గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు ఎన్.గణపతి మంత్రికి వివరించారు. కాలనీలో నిర్మాణం పూర్తి అయిన గృహాలను పర్యటించి లబ్ధిదారులతో నేరుగా ముచ్చటించారు. తదుపరి అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 17 వేల పైచిలుకు జగనన్న లేఅవుట్ల ద్వారా 32 లక్షల మందికి ఇళ్లు అందిస్తున్నామని, అన్ని చోట్లా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిర్మాణాలకు సంబంధించిన సామగ్రిని లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్నామని, సుమారు రూ.750 కోట్ల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.32 వేల కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే లోగా ప్రతి కాలనీలో హెల్త్ సెంటర్, సచివాలయం, అంగన్వాడీలు, పాఠశాలలు, ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం ఇళ్లు మంజూరు కానివారు ఎవరైనా సొంత స్థలం కలిగి ఉంటే వెంటనే ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఒక యజ్ఞంలా ఈ ప్రక్రియను కొనసాగించి ఉగాది నాటికి శతశాతం పనులు ప్రారంభయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఇళ్ల నిర్మాణాలపై కొందరు చేస్తున్న విమర్శలు సరికాదన్నారు. సభలో పలువురు లబ్ధిదారులు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం లో గృహం మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీకాకుళం నియోజకవర్గం శ్రీకాకుళం మండలం అంపోలు గ్రామంలో 1134 ప్లాట్లు 24.60 ఏకరాల్లో జగనన్న కాలనీ నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు, గొర్లె కిరణ్ కుమార్ ఇరత ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగాలిప్పిస్తామని వసూళ్లు.. నిందితుల అరెస్టు

అమరావతి, ఫిబ్రవరి 25: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తూ.. నకిలీ అప్పాయింట్ మెంట్ ఆర్డర్లు చూపిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న నిందితులను గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. క్లర్క్ ఉద్యోగాలు వచ్చాయని, నకిలీ కాల్ లెటర్స్ ను సృష్టించిన వ్యక్తులను మందడం శివార్లలో శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. తుళ్లేరు సీఐ దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల హైకోర్టు డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్ కె. ఎస్.వి. ప్రసాద్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

విచారణలో భాగంగా రాజమండ్రికి చెందిన యల్లా ఉమామహేశ్వరరావు, పోనంగి సత్యసాయి చక్రధర్ మరికొందరు కలిసి ఉద్యోగాలు ఇప్పిస్తామని, నకిలీ ఆర్డర్ తయారుచేసి వారికి చూపించి డబ్బు వసూలు చేశారని తెలిపారు. డీఎస్పీ పోతురాజు ఆదేశాల మేరకు సీఐ దుర్గా ప్రసాద్ కు అందిన ఖచ్చితమైన సమాచారంతో ఎస్సై శ్రీహరి, సిబ్బంది మందడం గ్రామ శివార్లలో ముద్దాయిలను గుర్తించి అరెస్ట్ చేశారు. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో ఇంకా కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. చాకచక్యంగా ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సీఐ దుర్గా ప్రసాద్, ఎస్సై శ్రీహరి , సిబ్బందిని డీఎస్పీ పోతురాజు అభినందించారు.

అనేక స్వదేశీ వ్యాక్సిన్‌ల అభివృద్ధి ద్వారా భారతదేశం యొక్క శాస్త్రీయ సామర్థ్యం నిరూపించబడింది: డాక్టర్ మన్సుఖ్ మాండవియా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈరోజు ఇక్కడ ఇన్స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్ (ఇన్స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజీ అండ్ కాంపిటీటివ్‌నెస్ యొక్క గ్లోబల్ నెట్‌వర్క్‌లో భాగం మరియు హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌కు అనుబంధంగా ఉంది)కు సంబంధించిన రెండు నివేదికలను విడుదల చేసారు. 'కొవిడ్-19-ఇండియాస్ వ్యాక్సిన్ డెవలప్‌మెంట్ స్టోరీ' మరియు 'ఇండియాస్ కోవిడ్ - 19 వ్యాక్సినేషన్ అడ్మినిస్ట్రేషన్ జర్నీ' పేరుతో ఈ నివేదికలు భారతదేశ కొవిడ్-19 వ్యాక్సిన్ అభివృద్ధి మరియు పరిపాలనా ప్రయత్నాల విజయానికి దోహదపడిన కీలకమైన అంశాలను హైలైట్ చేస్తున్నాయి.వీటిలో ఇందులో దేశీయ వాక్సీల తయారీ కూడా ఉంది. టీకాల సురక్షితమైన నిర్వహణను నిర్ధారించే ఆమోదాల కోసం ధృఢమైన మరియు సమయానుకూల విధానాలు మరియు ప్రోటోకాల్‌లు ఉన్నాయి. ఈ నివేదికలు భవిష్యత్తులో మహమ్మారి నిర్వహణ మరియు ప్రజారోగ్య సమస్యల కోసం నేర్చుకోవడానికి ఉపయోగపడే ముఖ్యమైన కీలకమైన సమాచారం మరియు అనుభవాలను సంకలనం చేశాయి.

ఈ సందర్భంగా డాక్టర్ మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ ' భారతదేశం చేపట్టిన భారీ ప్రయత్నాలకు సంబంధించిన ఈ కఠినమైన డాక్యుమెంటేషన్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్‌గా ప్రారంభించడం నాకు సంతోషంగా ఉంది. అనేక స్వదేశీ వ్యాక్సిన్‌ల అభివృద్ధి ద్వారా భారతదేశ శాస్త్రీయ సామర్థ్యం ప్రదర్శించబడింది, వీటిని డబ్లూహెచ్ఓ ఆమోదించింది; బలమైన నిఘా నెట్‌వర్క్ ద్వారా వ్యాప్తి చెందుతున్న సంక్రమణను గుర్తించడం, పరీక్షించడం, చికిత్స చేయడం వంటి సామర్థ్యాలు మనకు ఉన్నాయి; గౌరవనీయుల దార్శనిక నాయకత్వంలో మన ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఫ్రంట్‌లైన్ కార్మికులు మరియు పౌరులు ప్రదర్శించిన సంఘీభావంతో ఇది సాధ్యపడింది. ప్రధాన మంత్రి రాష్ట్రాలు మరియు ఇతర మంత్రిత్వ శాఖల సహకారంతో కోవిడ్-19 వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను విజయవంతం అయింది.

కోవిడ్-19 వ్యాక్సిన్‌లకు అర్హులైన భారతదేశంలోని 1.3 బిలియన్ల మెజారిటీ ప్రజలకు వ్యాక్సిన్‌లను పంపిణీ చేయడం మరియు నిర్వహించడం ద్వారా భారత ప్రభుత్వం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్లను నివేదికలు గుర్తించాయి; దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రబలంగా ఉన్న వ్యాక్సిన్ సంకోచాన్ని పరిష్కరించడంతో పాటు టీకా ఆసక్తిని మరియు సమానమైన పంపిణీ మరియు సమర్థవంతమైన నిర్వహణను నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి కేంద్రం పనిచేసింది.

ం భారతదేశ పరిమాణం మరియు వైవిధ్యతను పరిగణనలోకి తీసుకుని వారు భారీ ప్రయత్నాలను కూడా అభినందిస్తున్నారు. భారతదేశ టీకా కార్యక్రమం యొక్క దశలవారీ విధానం..ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఫ్రంట్‌లైన్ కార్మికులు, వృద్ధులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారితో సహా అత్యంత అవసరమైన జనాభాకు ప్రాధాన్యత ఇవ్వడం ఈ నివేదికలలో ఉదాహరణగా చూపబడింది.

టీకా సమయంలో ప్రతికూల సంఘటనలను నిర్వహించడానికి ఆరోగ్య సంరక్షణ నిపుణుల శిక్షణ మరియు నైపుణ్యం కోసం ప్రయత్నాలను కూడా నివేదికలు గుర్తించాయి; భారతదేశ కోవిన్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా వ్యాక్సినేషన్ సెషన్‌ల డిజిటల్ షెడ్యూలింగ్ మరియు ధృవీకరణ పోస్ట్-వ్యాక్సినేషన్ వంటివి ఇతర దేశాలు నేర్చుకోగల ప్రపంచ ఉత్తమ అభ్యాసాలు . సామాజిక దూరాన్ని నిర్ధారించడానికి తీసుకున్న చర్యలు మరియు వాటాదారులు మరియు భాగస్వాములందరి ప్రయత్నాలు గుర్తించబడ్డాయి. పత్రాలు టీకా సెషన్ల నాణ్యతను కూడా అధ్యయనం చేస్తాయి; కోల్డ్-చైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు లాజిస్టిక్స్ పనితీరు, మరియు టీకా ప్రక్రియ యొక్క సజావుగా నిర్వహణ కోసం జాతీయ మరియు ఉప-జాతీయ స్థాయిలలో సెట్ చేయబడిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిజ-సమయ పర్యవేక్షణ మరియు ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

భారతదేశం యొక్క విజయాన్ని సైన్స్‌లో పొందుపరిచినట్లు పునరుద్ఘాటిస్తూ సోషల్ ప్రోగ్రెస్ ఇంపరేటివ్ సీఈఓ డాక్టర్ మైఖేల్ గ్రీన్ ప్రతి విషయంలోనూ భారతదేశం యొక్క ప్రతిస్పందనను ప్రశంసించారు. "మహమ్మారికి వ్యతిరేకంగా వ్యాక్సిన్ అత్యంత ప్రభావవంతమైన చర్య, మరియు ప్రకృతిలో నివారణగా ఉండటం వలన, ఇది మహమ్మారి వ్యాప్తిని అరికట్టగలదు మరియు రోగాన్ని నయం చేయగలదని సాధారణంగా మానవాళికి ఆశ మరియు హామీనిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిన మహమ్మారి కారణంగా సంభవించిన విపత్తు సాధారణ జీవన విధానానికి విఘాతం కలిగించి, అనేక మంది ప్రాణాలను కోల్పోవడానికి కారణమైనప్పటికీ మరోవైపు, ఇది మానవులలో మహమ్మారిని ఎదుర్కోవడానికి దృఢ సంకల్పం మరియు సుముఖతను ప్రేరేపించింది. వ్యాక్సిన్ తయారీ, పంపిణీ మరియు దాని పౌరులు ప్రదర్శించే స్థితిస్థాపకత నుండి ప్రతి రంగంలో భారతదేశ ప్రతిస్పందనను చూడటం ప్రోత్సాహకరంగా ఉంది.

మహమ్మారి సమయంలో సాంకేతికత పోషించిన కీలక పాత్రను హైలైట్ చేస్తూ, హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ మార్క్ ఎస్పోసిటో భారతదేశం ఇంత వైవిధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ జాతీయ సంక్షోభాన్ని పరిష్కరించడమే కాకుండా, భవిష్యత్ ప్రజలను ఎదుర్కోవటానికి సాంకేతికతను వినూత్నంగా ఉపయోగించేందుకు ప్రపంచానికి బ్లూప్రింట్‌ను రూపొందించిందని పేర్కొన్నారు. భారతదేశం యొక్క విశిష్ట కార్యక్రమాలు, కరోనా కేసుల నిజ-సమయ ట్రాకింగ్ మరియు నియంత్రణ కోసం ఇ-గవర్నెన్స్ మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టడం, డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ స్టాండర్డ్స్‌తో సమానంగా పిఐఇ కిట్‌ల స్వదేశీ తయారీ మరియు టెస్టింగ్ స్వాబ్‌ల స్థానికీకరించిన తయారీ చాలా గొప్పవి. మహమ్మారి పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నం అలాగే కోవిన్ మరియు ఆరోగ్య సేతు వంటి మొబైల్ యాప్‌ల స్వీకరణ దేశంలో ఆవిష్కరణ వాతావరణాన్ని పెంచింది. ఇది ఉత్పాదకతను పెంచడం మరియు లబ్ధిదారులకు సమయాన్ని ఆదా చేయడం ద్వారా విశ్వసనీయమైన వాగ్దానాన్ని అందించింది. ఇది టీకాలు వేయకుండా పౌరులకు అనిశ్చితిని కూడా తొలగించిందని తెలిపారు.

ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్ చైర్, డాక్టర్ అమిత్ కపూర్ భారతదేశం యొక్క విశిష్ట లక్షణాన్ని సంస్కృతితో మిళితం చేయడం మరియు టీకా సంశయాన్ని తొలగించడానికి దాని కమ్యూనికేషన్ వ్యూహంలో సంఘీభావాన్ని పెంపొందించడాన్ని ప్రశంసించారు. " వ్యాక్సిన్ నిర్వహణ సమయంలో ఉన్న శ్రామికశక్తికి ఆన్‌లైన్ శిక్షణ పర్యావరణ వ్యవస్థ మరియు కమ్యూనికేషన్ మరియు మాస్ మొబిలైజేషన్ కార్యక్రమాల ద్వారా వ్యాక్సినేషన్ పట్ల ప్రవర్తనా మార్పును తీసుకురావడానికి బాధ్యత వహించే లాస్ట్-మైల్ ఎనేబుల్స్, టీకా చొరవ విజయవంతానికి కీలకంగా పనిచేశాయి. వీటితో పాటు భారతదేశం యొక్క యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్, డెలివరీ, లాజిస్టిక్స్ మరియు కార్యాచరణ సమన్వయం కోసం రాపిడ్ ఇమ్యునైజేషన్ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ (ఆర్ఐఎస్ఈ), నాలెడ్జ్ మరియు స్కిల్-బిల్డింగ్ ప్యాకేజీ అభివృద్ధి చేయబడింది. అందువల్ల, వ్యాక్సిన్‌లకు సంబంధించిన సమాచార ప్రవాహాన్ని నిర్వహించడంలో వాటాదారులకు సమగ్ర కమ్యూనికేషన్ వ్యూహం మార్గనిర్దేశం చేసిందని చెప్పారు.

సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈరోజు సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిని సందర్శించారు. సఫ్దర్‌జంగ్ హాస్పిటల్, వర్ధమాన్ మహావీర్ మెడికల్ కాలేజీ విభాగాల అధిపతులు మరియు సిబ్బందితో వివిధ అంశాలపై ఆయన చర్చించి పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అమలు చేయాల్సిన చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. వివిధ విభాగాల అధిపతులు, నర్సులు, భద్రత మరియు పారిశుద్ధ్య సేవల అధిపతులతో 2.5 గంటలకు పైగా డాక్టర్ మన్సుఖ్ మాండవీయ చర్చలు జరిపారు. ఆసుపత్రి సక్రమ నిర్వహణ, క్లినికల్ పద్ధతులు, వ్యాధి నియంత్రణ చర్యలు, పారిశుద్ధ్య ఆంశాలు, రోగులకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించే అంశాలపై మంత్రి సిబ్బంది నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. పేదలు, నిరుపేదలు మరియు వెనుకబడిన వర్గాలకు మహమ్మారి సమయంలో 24 గంటల పాటు సేవలు అందించేందుకు చేసిన కృషిని మంత్రి కి సిబ్బంది వివరించారు.

రోగులకు అత్యున్నత నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు మరింత సమర్థంగా అంకిత భావంతో పని చేయాలని సిబ్బందికి మంత్రి సూచించారు. దీనికోసం అన్ని విభాగాల మధ్య సమన్వయం అవసరమని అన్నారు. విమర్శలను సానుకూల దృక్పథంతో స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సలహా ఇచ్చారు. విమర్శలను పరిష్కరించి, మరింత సమర్థంగా సేవలను అందించే పని సంస్కృతిని సిబ్బంది అలవరచుకోవాలని కేంద్ర మంత్రి అన్నారు. , ఉమ్మడి లక్ష్యాలు, లక్ష్యాలు మరియు పని సంస్కృతి ద్వారా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. "ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఉత్తమమైన ఆరోగ్య సంరక్షణ ఎలా అందించాలనే అంశం మన లక్ష్యంగా ఉండాలి. స్పష్టత ఉన్నప్పుడు ఈ లక్ష్య సాధన సులువవుతుంది. లక్ష్యం, లక్ష్య సాధనకు అనుసరించాల్సిన విధానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి స్పష్టమైన కార్యాచరణతో పనిచేయాలి " అని ఆయన పేర్కొన్నారు.

పనితీరులో నిర్లక్ష్య వైఖరితో పనిచేసేవారిని క్షమించే ప్రసక్తి లేదని డాక్టర్ మాండవ్య స్పష్టం చేసారు. అన్ని స్థాయిలలో పనిచేస్తున్న వారి పట్ల ఒకే విధమైన విధానాన్ని అనుసరిస్తామని అన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సలహా ఇచ్చారు. "గైర్హాజరు మరియు పేలవమైన పనితీరు గుర్తించడం సాధ్యం కాదన్న అభిప్రాయాన్ని సిబ్బంది విడనాడాలని ఆయన అన్నారు. సెక్యూరిటీ మరియు కాంట్రాక్టు సిబ్బందితో సహా అన్ని స్థాయిలలో ఉద్యోగుల పనితీరు మరియు హాజరును అంచనా వేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి హెచ్ఓడిలను కోరారు. సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరయ్యేలా చూడాలని, విధులను సక్రమంగా నిర్వహించేలా చూసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్ష్యాల మేరకు పనిచేసి నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి విభాగంలో తప్పనిసరిగా చర్యలు అమలు కావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అత్యుత్తమ పనితీరును స్వల్ప కాలానికి పరిమితం చేయకుండా శాశ్వత ప్రాతిపదికను అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందించే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు.

సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిని అత్యంత నాణ్యత కలిగిన అత్యంత ప్రసిద్ధ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది పని చేయాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన పూర్తి సహకారాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అందిస్తుందని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ హామీ ఇచ్చారు.

విభాగ అధిపతులు ప్రతి వారం తమ సిబ్బందిని కలవాలని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ సూచించారు. అన్ని విభాగాలను స్వయంగా దర్శించి సిబ్బంది పనితీరును సమీక్షించాలని అన్నారు. పనితీరు మెరుగువడేలా చర్యలు తీసుకోవాలని కూడా డాక్టర్ మాండవ్య విభాగ అధిపతులకు సూచించారు. ప్రభుత్వ రంగ ఆసుపత్రుల్లో పెద్ద సంఖ్యలో రోగులు చికిత్స పొందుతున్నారని మంత్రి అన్నారు. వివిధ ఆరోగ్య అంశాలపై , విశ్లేషణాత్మక అధ్యయనాలు నిర్వహించేందుకు ప్రభుత్వ సంస్థల్లో అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు. అధ్యయనాలు నిర్వహించి వాటిని ప్రసిద్ధ పత్రికలలో ప్రచురించాలని వారిని కోరారు.

దేశంలో కోవిడ్ 19 మహమ్మారిని సమర్థవంతంగా నివారించిన వైద్యులను మంత్రి అభినందించారు.తమ పనితీరు, ప్రతిభతో భారతీయ వైద్యులు ప్రపంచవ్యాప్త గుర్తింపు గౌరవం పొందారని కేంద్ర మంత్రి ప్రశంసించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మరింత అభివృద్ధి చేయడానికి మరిన్ని చర్యలు అమలు జరగాలని అన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఫార్మా మరియు పరిశోధన అభివృద్ధి అంశాలలో భారతదేశం తన సామర్థ్యాన్ని ప్రదర్శించాలని ఆయన అన్నారు. 3 కోట్ల రూపాయల విలువ చేసే 1వ కాయకల్ప అవార్డు సాధించిన ఆసుపత్రిని అభినందించారు.

ఈ సమావేశంలో ఆరోగ్య సేవ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ (డాక్టర్ .) సునీల్ కుమార్, సఫ్దర్‌జంగ్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్వీ ఆర్య, వివిధ విభాగాల అధిపతులు, పారిశుద్ధ్యం , కాయకల్ప కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన అమరావతి ప్రజా దీక్ష .. నిమ్మరసం అందించిన ధూళిపాళ్ల



అమరావతి, ఫిబ్రవరి 25:అమరావతినే రాజధానిగా కొనసాగించాలని వెలగపూడిలో కొనసాగుతున్న రైతుల దీక్ష 800వ రోజు సందర్భంగా తలపెట్టిన 24గంటల సామూహిక దీక్ష శుక్రవారం ముగిసింది. తెదేపా నేత దూళిపాళ్ల నరేంద్ర బాబు రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాన్ని నమ్మి రైతులు 34 వేల ఎకరాల భూమిని అమరావతి కోసం ఇచ్చారని , వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని సర్వనాశనం చేసేలా రాజధానిపై కక్ష సాధిస్తూ నిర్వీర్యం చేస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే రాజధాని రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి మూడు ముక్కలాట మాని అమరావతిని రాజధానిగా ప్రకటించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రకటన చేశారని విమర్శించారు. రాజధాని కోసం 30 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు, ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రైతులు, ప్రజలు మహా ఉద్యమాన్ని నడుపుతున్నారన్నారు. అధికారం ఉందని ముళ్ల కంచెలు వేసినా, వాటిని దాటి 800 రోజులుగా ఉద్యమం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఆళ్ళ రామకృష్ణ రెడ్డి అమరావతి ఇక్కడే ఉంటుందని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమరావతిలో ఏముంది? శ్మశానం అని వైసీపీ నేతలు హేళన చేశారని, ఇప్పుడు ఆ శ్మశానాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకుంటారా?? అని నరేంద్ర ప్రశ్నించారు. జై అమరావతి నినాదం దీక్షలో హోరెత్తింది. అమరావతే తమ అంతిమ లక్ష్యం అంటూ అక్కడి రైతులు, మహిళలు, కూలీలు ఉద్యమ పిడికిలి బిగించారు. ఎన్ని అవమానాలు ఎదురైనా.. అడ్డంకులు కల్పించినా.. కేసులు పెట్టినా అడుగులు వెనకకు పడవంటూ తెగేసి చెప్పారు.

శ్రీశైలం దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ

శ్రీశైలం, ఫిబ్రవరి 25:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, వేదపండితులు, దుర్గామల్లేశ్వర దేవస్థానం సిబ్బందికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాల సమర్పణ సంకల్పం పట్టించారు. తర్వాత నూతన వస్త్రాలకు పూజాదికాలు జరిపించారు.

ఈ సందర్భంగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. భ్రమరాంబ మాట్లాడుతూ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరుపున ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించామన్నారు. జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామి వారికి, మహాశక్తిస్వరూపిణి అయిన భ్రమరాంబాదేవివారికి బ్రహ్మోత్సవాలలో పట్టువస్త్రాలను సమర్పించే అవకాశం రావడం తమ పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నాన్నారు.

తెలంగాణలో పెరిగిన స్టూడెంట్ డ్రాపౌట్స్.. చివరాఖరున భూపాలపల్లి జిల్లా

హైదరాబాద్, ఫిబ్రవరి 25:రాష్ట్ర వ్యాప్తంగా బడికి దూరంగా ఇంకా వేలాది మంది విద్యార్థులు కనిపి స్తున్నారు. పుస్తకం పట్టకుండా అక్షర జ్ఞానానికి దూరంగా ఉంటున్నారు. మరీ ముఖ్యంగా హైస్కూల్ స్థాయిలో విద్యార్థుల డ్రాపౌట్ రేటు ఎక్కువగా ఉంది. అయితే ఇది ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల కంటే ఉన్నత పాఠశాలల్లోనే డ్రాపౌట్ రేటు ఎక్కువగా ఉంది. హైస్కూల్ చదివే విద్యార్థులే ఎక్కువగా బడిని మధ్యలో మానేసినట్లుగా తెలు స్తోంది. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ తాజాగా విడుదల చేసిన తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్-2021లో ఈ గణాంకాలు వెల్లడించింది. 2019-20 నాటికి ఉన్నత పాఠశాలల్లో రాష్ట్ర వ్యాప్తం గా మొత్తం డ్రాపౌట్ రేటు 12.29 శాతంగా నమోదైంది. నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019-20లో మొత్తం 40,898 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 20,752 ప్రాథమిక పాఠశాలలు (

కరోనా సంక్షోభంలో కూడా ఆగని సంక్షేమ ఫలాలు

-పంట మర్పిడిపై రైతులు చర్చలు జరిపి లాభదాయకమైన పంటలు వేయాలి.!

- శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25:(నేటినిజం ప్రతినిధి):కరొనాసంక్షోభం వల్ల రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ కొన్ని కొన్ని వొదు దు దుకులకు గురైనప్పటికీ ఇక్కడ కూడా సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా, పెన్షన్లు దళిత బంధు,కల్యాణ లక్ష్మి ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాల్లో ఇలాగే అనేక సంక్షేమ నిర్విరామంగా జరిగాయి అని ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు అంచెలంచెలుగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు అన్నారు శుక్రవారం ఎం.ఎల్.ఏ రమేష్ బాబు వేములవాడ రూరల్ మండలంలోని అచ్చన్నపల్లిలో రూ. 16 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ బిల్డింగ్ను పారంభోత్సవం చేశారు. జెడ్.పే నిధులతో అచ్చన్నపల్లిలో రూ. 5 లక్షలతో నిర్మించే అంబేద్కర్ భవనానికి భూమి పూజ, నమిలిగుండుపల్లిలో రూ. 5 లక్షలతో స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. వట్టెముల గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతు వేదికను ప్రారంభించారు. ఫాజులనగర్లో రూ. 10 లక్షలతో నిర్మించిన మత్స్య పారిశ్రామిక భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్కు అనుగుణంగా పండిచాలంటే రైతులకు చాలా కష్టమని, అందుకు రైతులు సమిష్టిగా నిర్ణయం తీసుకుని పంట మార్పిడి చేయాలన్నారు. ఇక్కడ రైతులు పాడి ఉత్పత్తులపై మొగ్గు చూపడం అభినందనీయమన్నారు. కోతుల బెడద నివారణకు సబ్సిడీ ద్వారా ఫెన్సింగ్ ఏర్పాట్లకు కృషి చేస్తామన్నార తప్పకుండా ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని, మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని అన్ని పాఠశాలను అన్ని హంగులతో అభివృద్ధి చేసుకుందామని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుందామని రానున్న బడ్జెట్లో ఎవరి జాగలోవాళ్ళు ఇల్లు కట్టుకొనే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించబోతున్నారు అని అలాగే 57 సంవత్సరాల వారికి ఫించన్లు కూడా రాబోతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్.పి చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి , ఎం.ఎం.సి చైర్మన్ గడ్డం హనుమాండ్లు గారు, జెడ్.పి.టి.సి యేష వాణి ఎం.పి.పి బండ మల్లేశం, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి తెరాస రూరల్ అధ్యక్షులు గోస్కుల రవి , ఎం.పి.టి.సీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేస్‌లతో రెచ్చిపోయిన ఆటోవాలాలు.. గాల్లో ఆటోలు..

హైదరాబాద్, ఫిబ్రవరి 25: కారు రేస్‌లు, బైక్ రేస్‌లు చూశాం. కానీ ఆటో రేస్‌లను ఎప్పుడు చూసి ఉండరు. కానీ ఓ ముగ్గురు ఆటోవాలాలు రెచ్చిపోయారు. ఆటోలను గాల్లోకి లేపుతూ ప్రమాదకర విన్యాసాలు చేసి.. వాహనదారులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారు. అర్ధరాత్రి సమయంలో పాతబస్తీ రోడ్లపై హంగామా చేశారు.

పాత బస్తీలోని సంతోష్ నగర్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఆటో రేస్‌లతో ఆటోవాలాలు రెచ్చిపోయారు. ఓ ముగ్గురు ఆటోవాలాలు ప్రమాదకరమైన విన్యాసాలకు పాల్పడ్డారు. కేకలు వేస్తూ.. ఆటోలను గాల్లోకి లేపుతూ హంగామా సృష్టించారు. కేవలం రెండు చక్రాలతోనే ఆటోలను నడిపి.. అందర్నీ భయభ్రాంతులకు గురి చేశారు. రోడ్డుపై ఇతర వాహనదారులను ఆ ఆటోవాలాలు బేంబెలెత్తించారు. విషయం తెలుసుకున్న ఫలక్‌నూమా పోలీసులు ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

హారాలజీ యొక్క నూతన కేంద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 25: వర్క్ ఫ్రమ్ హోమ్, లాక్‌డౌన్, క్వారంటైన్ మరియు ఆంక్షలు లాంటి పదాలు ప్రతి ఒక్కరి పెదాలపై నిత్యం పలుకుతూనే ఉన్న కాలమిది. ప్రపంచం మారిందన్నది సుస్పష్టం మరియు కొద్ది మంది ఈ మార్పు ప్రభావాలనూ అనుభవిస్తున్నారు. మరీ ముఖ్యంగా లగ్జరీ రిటైల్ పరిశ్రమలో ఇది మరింత స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ సంక్షోభ కాలంలో, రిటైల్ బొటిక్‌లెట్లు బలవంతంగా తమ వ్యాపారాలను కీలకంగా మార్చుకోవడంతో పాటుగా తమ వ్యాపార సమూనాలను పునరావిష్కరించుకోవాల్సి వస్తుంది. తద్వారా పరిస్థితులకనుగుణంగా మారడంతో పాటుగా వినియోగదారుల కోసం తమ తలుపులు తెరువడమూ సాధ్యమవుతుంది. అమెజాన్ లేదంటే మరేదైనా ఈ?బొటిక్ సైట్‌లో ఓ బాటిల్ షాంపూ, కొన్ని కిరాణా సరుకులు లేదా ఆభరకు వస్త్రాలు, షూస్ కొనుగోలు చేయాలనుకోవడం అతి సాధారణంగా మారింది మరియు చాలామంది అత్యంత సౌకర్యవంతమైన మార్గంగానూ దీనిని భావిస్తున్నప్పటికీ తమ విలాస వస్తువుల కొనుగోళ్లకు మార్గంగా భావించడం మాత్రం అరుదు. ఇది మారేందుకు సమయం!

ఆరు సంవత్సరాల క్రితం తమ తలుపులను తెరిచిన ఆర్ట్ ఆఫ్ టైమ్, తమ వినియోగదారులకు అసాధారణ ఎంపికతో కూడిన అత్యున్నత టైమ్ పీసెస్‌ను సుప్రసిద్ధ బ్రాండ్లు అయినటువంటి కార్టియర్, ఐడబ్ల్యూసీ, పెనెరయ్, రోజర్ డ్యుబియస్, జీగర్ లీకోచర్, ఉలీస్సీ నార్దినన్ మరియు మరెన్నో అందిస్తుంది. తమ అసాధారణ వినియోగదారుల సేవల పరంగా సుప్రసద్ధం కావడంతో పాటుగా సాటిలేని అమ్మకం తరువాత సేవలు, ప్రొఫెషనల్, సుశిక్షితులైన, అపార నైపుణ్యం కలిగిన సిబ్బందితో వాచ్ ప్రేమికులు, సేకరణ ప్రియులు. మొదటిసారి వాచ్ కొనుగోలు చేసే వారికి స్వర్గధామంగా ఆర్ట్ ఆఫ్ టైమ్ నిలువడంతో పాటుగా కాలంతో పాటుగా ప్రాచుర్యమూ పొందింది. ఇప్పుడు లగ్జరీ వాచ్‌లకు సంబంధించి భారతదేశ వ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యమైన, ఎక్కువ మంది ఇష్టపడే కేంద్రంగా నిలువడానికి తమ తరువాత అడుగు వేసింది.

ఈ జనవరి తో ప్రారంభించి, ఆర్ట్ ఆఫ్ టైమ్ తమ ప్రత్యేకమైన ఈ?బొటిక్‌ను ప్రారంభించింది. ఇది వినియోగదారులు తాము కోరుకున్న టైమ్ పీసెస్‌ను ఆన్‌లైన్‌లో చూడటంతో పాటుగా సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా తమ ఇంటి నుంచి కొనుగోలు చేయవచ్చు. ఆర్ట్ ఆఫ్ టైమ్ యొక్క ప్రత్యేకమైన స్టోర్ సేవలు తమ ఈ?బొటిక్‌లో సైతం హాల్‌మార్క్‌గా ఉంటాయి. వీడియో కన్సల్టేషన్స్, వ్యక్తిగత అపాయిం?మెంట్స్ , పూర్తిగా అంకితం చేసిన సిబ్బందితో పాటుగా భారతదేశ వ్యాప్తంగా వైట్ గ్లోవ్ డెలివరీ సేవలను సైతం ప్రామాణిక పద్ధతిలో అందిస్తారు. తద్వారా వినియోగదారులు ఆర్ట్ ఆఫ్ టైమ్ యొక్క వైవిధ్యమైన అనుభవాలను బొటిక్‌కు వెళ్లకుండానే పొందవచ్చు.

అదనపు కాంప్లిమెంటరీ సేవలు అయిన చెక్కడం (నిర్దిష్టమైన బ్రాండ్లు మరియు మోడల్స్‌పై మాత్రమే), గిఫ్ట్‌కార్డులు, వ్యక్తిగత సందేశాలు మరియు కస్టమైజేషన్ సైతం లభిస్తాయి. తద్వారా ప్రతి వినియోగదారుడూ తమకు ఖచ్చితంగా ఏది కావాలో అదే కోరుకుంటాడు.

అంతర్జాతీయంగా శక్తివంతమైన బ్రాండ్లు అయిన కార్టియర్, ఐడబ్ల్యూసీ, పనేరాయ్, జీగర్ లాకోచర్ మరియు మరెన్నో బ్రాండ్లు ఇక్కడ లభ్యమవుతాయి. 100% ఆధీకృతకు ఆర్ట్ ఆఫ్ టైమ్ భరోసా అందిస్తుంది.

నెల్సన్ మండేలా స్ఫూర్తితో 'మన ఊరు మన బడి' : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25:: ప్రపంచాన్ని మార్చే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉందన్న నెల్సన్ మండేలా మాటలను స్ఫూర్తిగా తీసుకొని సీఎం కేసీఆర్ విద్యకు విశేషమైన ప్రాధాన్యత కల్పిస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

శుక్రవారం జిల్లాలోని అమ్రాబాద్ మండలంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అమ్రాబాద్ లో ఏర్పాటు చేసిన 'మన ఊరు మన బడి' , 'మన బస్తీ మన బడి' అవగాహన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. విద్యతో సమాజమే మారుతుందన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ 'మన ఊరు మన బడి' కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఇందుకోసం 7 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు మంత్రి తెలియజేసారు. మన ఊరు మన బడి కార్యక్రమానికి తమవంతు సహకారం అందించడానికి దాతలు సైతం ముందుకు రావాలని, అందరి భాగస్వామ్యం ఉంటే మరింత బాగా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. డిగ్రీ కళాశాల భవనం నిర్మించడానికి స్థలం దానం చేసిన వీరయ్య దంపతులు, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేసిన నర్సింగ్ రావును మంత్రి సన్మానించారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎంపీ పి. రాములు, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, జెడ్పీ చైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, డి.సి.సి.బి చైర్మన్ నిజాంపాషా తదితరులు ఉన్నారు.

కేతకీ సంగమేశ్వర జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ హనుమంతు రావు

సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (నేటినిజం ప్రతినిధి): మహాశివరాత్రి జాతరకు శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సజావుగా దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. గురువారం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై దేవస్థానం సమావేశ మందిరంలో జాహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావ్, డి సి ఎం ఎస్ చైర్మన్ శివ కుమార్ లతో కలిసి ఆయా శాఖల అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాతరకు జిల్లా నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికతో ఆయా శాఖల అధికారులు తమ తమ ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. వేగవంతంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో పారిశుద్ధ్యం ప్రధానమైనదని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేయుటకు సరిపడినంత మంది పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని, డస్ట్ బిన్స్ ఎక్కడికక్కడ పెట్టాలని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఝరాసంగం గ్రామం మొత్తం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు.

ట్రాన్స్కో వారు శివరాత్రి ఏర్పాట్లకే కాకుండా శాశ్వత ఏర్పాట్లూ చేసుకోవాలన్నారు. విద్యుత్ లో అంతరాయం లేకుండా, లో ఓల్టేజి సమస్య తలెత్తకుండా చూడాలని, భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. జాతర ప్రారంభం నుండి హెల్త్ క్యాంపులను ఏర్పాట్లు చేయాలని, కో విడ్ నిబంధనలు పాటించాలని డి.ఏం.అండ్ హెచ్.ఓ.కు సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ వారు అవసరమైనన్ని బస్సులను ఆయా రూట్లలో నడిచేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా 9 రోజులపాటు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, బారికేడ్లు, చెక్ పోస్టులు, వెహికల్ పార్కింగ్ , తదితర ప్రాంతాలన్నింటిలో పూర్తి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని ,మఫ్టీ టీమ్స్, పెట్రోలింగ్ వెహికల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళా ఫోర్స్ లేనందున మహిళా వాలంటీర్లను ఇవ్వాలని కలెక్టర్ను కోరారు. పంచాయతీ కార్యదర్శులను, అంగన్వాడీల నుండి మహిళా వాలంటీర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి ,పంచాయతీ రాజ్ అధికారులు దేవస్థానం వరకు భక్తులు సాఫీగా వచ్చేలా ఆయా రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని సూచించారు. ఎక్సైజ్ ,అగ్నిమాపక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి తమ తమ విధులు నిర్వహించాలన్నారు. పార్కింగ్ ఏరియాలలో, జాతరలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా ప్రత్యేకించి మహిళలకు 6 మొబైల్ బస్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని

ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు.

జాతరలో కల్తీ లేని క్వాలిటీ గల బ్రాండెడ్ వస్తువులు అమ్మే లా చూడాలని, అదేవిధంగా అధిక రేట్లకు అమ్మడాన్ని నియంత్రించాలని ఫుడ్ సేఫ్టీ అధికారికి సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతర సాఫీగా జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావ్ మాట్లాడుతూ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఆయా శాఖల అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దేవాలయం పరిసర ప్రాంతాలలో అక్రమ లిక్కర్ అమ్మ కాలను అరికట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ జాతరలో , దేవస్థానం పరిసర ప్రాంతాలు, రోడ్ సైడ్ ,బ్యాక్ సైడ్ ,పార్కింగ్ ఏరియాల లో లైటింగ్ పెంచాలని, హై పవర్ జనరేటర్ ఏర్పాటు చేసుకోవాల్సిందిగా దేవస్థానం

ఈ ఓ కు సూచించారు.

అదేవిధంగా అన్ని పార్కింగ్ ఏరియాలలో వైకులు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడ వద్దన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలతో సేవలందించాలన్నారు. జాతరకు సంబంధించిన పోస్టర్లను డిస్పే చేయాలని సూచించారు. జాతరలో ఏర్పాటు చేయడానికి కావలసిన సీసీ కెమెరాలను స్వయంగా తానే ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దేవాలయానికి వచ్చే దారులలో సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. శివ భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి దర్శనానికి తీసుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ గాయత్రీ దేవి, డిపిఓ సురేష్ మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ రఘు వీర్, ఆర్ అండ్ బి ఈ ఈ మధుసూదన్, శిశు సంక్షేమ అధికారి పద్మావతి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ధర్మేందర్, జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్,ఆయా శాఖల అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్ లు, దేవాలయ ఈవో శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యానికి సాహిత్యమే పునాది - డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25:(నేటినిజం ప్రతినిధి):సామాజిక చైతన్యానికి సాహిత్యం పునాది వంటిదని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ కళాశాల, కరీంనగర్ సహాయ ఆచార్యులు డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి పేర్కొన్నారు. స్థానిక అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ ఉ పీజీ కళాశాలలో శుక్రవారం నాడు తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలుగు సాహిత్యం - సామాజిక చైతన్యం' అంశంపై ఒక్క రోజు సదస్సులో ఆయన ప్రధాన వక్తగా విచ్చేసి ప్రసంగించారు. తెలుగు భాషపై సమాజంలో ఉన్న వివక్ష తొలగిపోవాలన్నారు. చరిత్రలో జరిగిన అనేక పోరాటాలు ఉద్యమాలకి సాహిత్యం ఊపిరి పోసి ముందుకు నడిపించిందని అన్నారు. పోతన, దాశరథి, కాళోజి, గురజాడ, సినారే వంటి ప్రముఖ సాహితీవేత్తలు తమ రచనల ద్వారా సమాజంలో చైతన్యం రగిలించారన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో ముందుకు తీసుకెళ్ళడంతో సాహిత్యం ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు.

ప్రముఖ సాహితీవేత్త, సినీ విమర్శకుడు, విశ్రాంత గ్రంథాలయాధికారి, రాష్ట్ర సెన్సార్ బోర్డ్ సభ్యుడు శ్రీవారాల ఆనంద్ గారు మాట్లాడుతూ నేటి యువతలో బుక్ కల్చర్ పోయి లుక్ కల్చర్ వచ్చిందని, పఠనాసక్తి పూర్తిగా సన్నగిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువత పాఠ్యాంశాలలో పాటు, సాహిత్యం, కళలు వంటిపై ఆసక్తిని పెంచుకుని వాటిలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. తదనంతరం ఆయన సుమారు రూ. 25,000/- విలువైన తెలుగు సాహిత్యం పుస్తకాలని కళాశాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. వాటిని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సాంకేతికత పురోగమనం వలన విద్యార్థులలో పఠనాసక్తి సన్నగిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని తమ దినచర్యలో ఒక భాగంగా చేసుకోవాలని, అప్పుడే వారిలో పరిపూర్ణ వ్యక్తిత్వం పెంపొందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. టి. శ్రీనివాస్, .ఐ క్యూఏసీ సమన్వయ కర్త వి.వెంకటేశ్వర్లు, మధురాజేష్, ప్రముఖ జర్నలిస్టు రవీందర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

-అధ్యక్షునిగా యన్. టి బాబు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలోశుక్రవారం టీయూడబ్ల్యూ ఐజెయూ వేములవాడ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో నూతనంగా వేములవాడ ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా యన్. టి బాబు యాదవ్ (వి 6 న్యూస్) ,టఉ పాధ్యక్షునిగాకొక్కు ల శ్రీనివాస్ (సిటీకేబుల్),ప్రధాన కార్యదర్శిగామ్యాసశ్రీనివాస్(ఎన్ టీవీ)అర్గనైజింగ్ కార్యదర్శిగా గడీల ప్రవీణ్ కుమార్ (రాజ్ న్యూస్) సహయకార్యదర్శిగా దూలం రఘు (6టీ వి)కోశాధికారిగా దూలం సంపత్ (మహా టీవీ) గౌరవ సలహాదారుగారాపెల్లిశ్రీనివాస్(సాక్షి టీవీ)కార్యవర్గ సభ్యులుగాతాళ్లపల్లి ప్రశాంత్ (ఐ న్యూస్) బుడంగారి మహేష్ (టీవీ 5)రేగులసాయిబాబ, (సీవిఆర్)మాదంబాబు(హెచ్ఎంటీవీ) మద్దిరాల నరేష్,(ప్రైమ్9)హింగేశ్రీనివాస్(స్టూడియోఎన్)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది.

ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ , ఎలాగందుల రవీందర్ రాష్ట్ర నాయకులు,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గండ్లశ్రీనివాస్,కోశాధికారి శరత్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ, మహేంద్ర చారి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చంద్ర శేఖర్,ప్రధాన కార్యదర్శి రవీందర్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హింగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అమర కొండ కిషన్, జిల్లా కార్యదర్శి దాసరి దేవేందర్, ఐజేయు కౌన్సిల్ సభ్యులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు టీవీ నారాయణ తోపాటు పంపరి శంకర్, ఎడ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

36 గంటల్లో హత్య కేసు మిస్టరీ చేధించిన పోలీసులు

అమరావతి, ఫిబ్రవరి 25:రెండు రోజుల క్రితం కృష్ణా జిల్లా తిరువూరులో ఓ రాత్రి జరిగిన హత్య కేసును 36 గంటల్లోనే పోలీసులు ఛేదించారు. ఈ నెల 23న కళ్యాణపు కృష్ణ చైతన్య (26) తిరువూరు బస్టాండ్ సమీపంలో దారుణ హత్యకు గురయ్యాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు తక్షణం ఐదు బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించారు. ఎక్కడికక్కడ అనుమానితులను గాలించారు. ఎట్టకేలకు హత్యకు పాల్పడిన మునుకుంట్ల శ్రీను (బాబు) , అతని అనుచరులు ఏడుగురిని విజన్ స్కూల్ సమీపంలో అదుపులోకి తీసుకున్నట్టు నూజివీడు డిఎస్పీ శ్రీనివాసులు మీడియాకు తెలిపారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడు మునుకుంట్ల శ్రీనుకు మృతుడు కళ్యాణ్ కృష్ణ చైతన్య కి మధ్య డబ్బు విషయంలో వివాదం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తులు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో

కేసు ఛేదనలో నిందితులను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన తిరువూరు సిఐ. భీమరాజు, సబ్ ఇన్ స్పెక్టర్లు దుర్గాప్రసాద్, పద్మారావు, గంపలగూడెం, విస్సన్నపేట ఎస్ ఐలు సతీష్, కిషోర్, హెడ్ కానిస్టేబుళ్లు మాధవరావు, శ్రీనివాసరావు, బాబురావు, కామేశ్వరరావు, కానిస్టేబుళ్లు తిరుపతిరావు, సత్యనారాయణను డీఎస్పీ అభినందించారు.

ఏడుపాయల జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేయాలి - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

మెదక్, ఫిబ్రవరి 25, 2022 (నేటినిజం ప్రతినిధి): ఏడుపాయల జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ నెల 27 లోగా అన్ని ఏర్పాటు పూర్తి చేయవలసినదిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. జాతర ఉత్సవాల ప్రారంభానికి సమయం తక్కువగా ఉన్నందున అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేసి ఉత్సవాలు విజయవంతగా జరిగేలా చూడాలని కోరారు. శుక్రవారం జాతర ఏర్పాట్లు, పనుల ప్రగతిని అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం లోని సమావేశ మందిరం లో అన్ని శాఖల అధికారులతో పనుల పై సమీక్షా నిర్వహించారు. ఏయే శాఖల వారికి ఏయే పనులు అప్పగించారు , ఏ స్థాయివరకు పనులు జరిగాయో సంబంధిత అధికారుల కు అడిగి తెలుసుకొన్నారు. జాతరలో నీటి ప్రవాహాన్ని తగ్గించి నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ ఇంజనీరును, సెక్టారు వారీగా మంచినీటి ఏర్పాటు, షవర్లు, శౌచాలయాల తో పాటు బట్టలు మార్చుకొనుటకు ప్రత్యేక గదులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. లడ్డు ప్రసాదాలకు రెండు కౌంటర్లు, వి.ఐ.పి , పంద రూపాయల టికెట్ ప్రత్యేక దర్శనం, సర్వ దర్శనానికి మూడు వరుసల క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, లైటింగ్, ఫ్లవర్ డెకరేషన్, శివలింగం ఏర్పాటుతో పాటు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేయాలని ఆలయ ఈ.ఓ. శ్రీనివాసుకు సూచించారు. ప్రధాన రహదారుల వెంట రూట్ మ్యాపులు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటుతో పాటు ప్రమాదాల నివారణకు, తప్పిపోయిన పిల్లల వివరాలు అనౌన్సమెంట్ వంటివి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఐదు ప్రధాన ప్రాంతాలలోభక్తులు స్నానమాచరించు చోట ఏర్పాటు చేయు గజ ఈతగాళ్లకు టార్చి, రోప్, విజిల్ వంటివి అందజేయాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, సరైన వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతరకు 200 ఆర్.టి.సి. బస్సులు త్రిప్పనున్నామని ప్రతిమ సింగ్ తెలిపారు. త్రాగునీటి సరఫరా పనులు నత్తనడకన జరుగుతున్నాయని పైపు లైన్ ల లీకేజీల పనులు వేగవంతగా చేపట్టి కుళాయిలు నల్లాలు బిగించాలని సూచించారు. జా